# విజ్ఞానాన్ని పెంపొందించుకోండి

## గ్రంథాలయ అధికారి హెచ్.నాగరాజు


సమ్మర్ క్యాంప్ పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

గొడ్డం, మే 6,ప్రభాతవార్త: రొద్దం శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాలు నిర్వహించడం జరుగుతుంది. వేసవి విజ్ఞాన శిబిరాల్లో పాల్గొని గ్రంథాలయంలో గల కథల పుస్తకాలు, మహానుభావుల జీవిత చరిత్రలు, సైన్స్, క్విజ్ పురాణాలు, చరిత్ర వంటి అనేక రకములైన పుస్తకాలను చదువుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఈ వేసవి సెలవుల నందు ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు 6 రుండి 10వ తరగతి వరకు గల విద్యార్థిని, విద్యార్థులు అందరూ ఈ వేసవి విజ్ఞాన శిబిరాలో పాల్గొని గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొవాలని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని గ్రంథాలయానికి పంపవలసినదిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి హెచ్.నాగరాజు, పాఠకులు, పిల్లలు, ప్రజలు పాల్గొన్నారు.

# తాసిల్దార్‌ను నియమించండి

## జడ్పీ చైర్మెన్‌కు విన్నపం


చైర్మెన్‌కు వినతి అందిస్తున్న దృశ్యం

**అమరాపురం, మే 6, ప్రభాతవార్త:** మండలంలో ప్రస్తుతం రెగ్యులర్ గాని, ఇంచార్జ్ గాని తాసిల్దార్ లేని కారణంగా మండల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని జడ్పీ చైర్మెన్ గిరిజమ్మకు అమరాపురం జడ్పిటిపి స్వారక్క నరసింహమూర్తి విన్నమించారు. తాసిల్దార్ సురేష్ కుమార్ గాయాల పాలవడంతో ప్రస్తుతం తాసిల్దార్ లేని కారణంగా విద్యార్థులు, రైతులు ఇబ్బందులు పడుతున్నారని తక్షణం తాసిల్దార్‌ను నియమించాలను అమే అధికారుల దృష్టికి జడ్పీ సమావేశంలో తీసుకెల్లారు. ఇందులో గుడిబండ జడ్పిటిసి బూతరాజు పాల్గొన్నారు.

# పిల్లలు, పెద్దలను అలరించిన వెంట్రిలాక్విజం

## -బొమ్మతో ప్రదర్శన ఇచ్చిన వెంట్రిలాక్విస్ట్ సంతోష్


బొమ్మతో ప్రదర్శన ఇస్తున్న ప్రముఖ వెంట్రిలాక్విస్ట్ సంతోష్

**ఉరవకొండ, మే 6 ప్రభాతవార్త :** అభయ ఫౌండేషన్, నిస్వార్థ స్వచ్ఛంధ సేవా సంస్థల ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని లయన్స్‌క్లబ్ స్టడీ, యోగ కేంద్రంలో జరిగిన వెంట్రిలాక్విజం విద్యార్థులను అలరించింది. సూపర్ 60 శిక్షణ పొందుతున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రుల కోసం ఆయా సంస్థలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. భారత దేశంలోనే ప్రముఖ వెంట్రిలాక్విస్ట్ సంతోష్ ఒక బొమ్మను చేతిలో ఉంచుకొని దాని ముఖ కవళికలు మారుస్తూ, తన నోరు కదపకుండా మాట్లాడుతూ బొమ్మ మాట్లాడుతున్నట్లు భ్రమను కలుగజేయగా విద్యార్థులు కేరింతలు కొట్టారు. దాదాపు రెండు గంటల పాటు ప్రదర్శన కొనసాగగా పిల్లలు, పెద్దలు ఎంతో ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో నిస్వార్థ సంస్థ అధ్యక్షులు తాటికొండ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

**10వ తరగతిలో 500 మార్కులుపైన వచ్చిన విద్యార్థులకు శిక్షణ :** 10వ తరగతి పరీక్షల్లో 500 మార్కులుపైన వచ్చిన విద్యార్థులకు ఈనెల 28న జరుగునున్న ఆర్జీటీ సెట్ పరీక్షకు అభయ, నిస్వార్థ సంస్థల ఆధ్వర్యంలో నిపుణులైన ప్రభుత్వ ఉపాధ్యాయులచే ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని నిస్వార్థ సంస్థ అధ్యక్షులు తాటికొండ వెంకట్ తెలిపారు. శిక్షణ ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు ఉంటుందని తెలిపారు. శిక్షణకు వచ్చే విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్, మధ్యాన్నం ఉచిత భోజనం అందిస్తామని ఇతర వివరాలకు సెల్ నంబర్ 99634 97250కు సంప్రదించాలని కోరారు.

# ఘనంగా కమ్యూనిస్టు నేత మహిపతి ఓబయ్య 32వ వర్ధంతి

## - సీపీఐ కార్యాలయంలో చిత్రపటానికి నివాళులర్పించిన పార్టీ శ్రేణులు


కమ్యూనిస్టు నాయకుడు మహిపతి ఓబయ్య చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

**ఉరవకొండ, మే 6 ప్రభాతవార్త :** కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ దివంగత మహిపతి ఓబయ్య 32వ వర్ధంతి శనివారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఘనంగా జరిగింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిపతి ఓబయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సంస్మరణ సభకు పార్టీ తాలుకా అధ్యక్షులు జె.మల్లికార్జున అధ్యక్షత వహించగా పార్టీ సీనియర్ నాయకులు ఎస్.శివన్న, మహిపతి శ్రీధర్, కాసుల రామాంజినేయులు, ఏఐటీయూసీ తాలుకా కార్యదర్శి యం.బి. చెన్నరాయుడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిపతి ఓబయ్య ఉరవకొండ తాలుకా పేదల సమస్యలపై ఎన్నో పోరాటాలు నిర్వహించడమే కాకుండా సర్పంచ్‌గా ఉన్నతమైన సేవలు అందించారన్నారు. కార్యదక్షత, నిబద్ధత, నిజాయితీ పర తమ భేదభావాలు లేకుండా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేశారని కొనియాడారు. ఆయనను నేటి తరం కమ్యూనిస్టులు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఉరవకొండ, వజ్రకరూరు, విడపనకల్లు, మండలాల కార్యదర్శులు తలారి మల్లి, డి.సుల్తాన్, కె.రమేష్, రైతు సంఘం తాలుకా ఉపాధ్యక్షులు బి.నాగరాజు, మహిళా సమాఖ్య నాయకులు వన్నూరమ్మ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సత్యసాయి మాతృమూర్తి ఈశ్వరాంబ వర్ధంతి

## - పట్టణంలో చిత్రపటంతో ర్యాలీ, బాలసాయి బాబా ఆలయంలో పూజలు- గురుచరణ భజనమందిరంలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

**ఉరవకొండ, మే 6 ప్రభాతవార్త :** భగవాన్ సత్యసాయిబాబా మాతృమూర్తి శ్రీ ఈశ్వరాంబ వర్ధంతి సందర్భంగా శనివారం ఈశ్వరాంబ డే, బాలవికాస్ దినోత్సవం పట్టణంలోని సత్యసాయి భజన మందిరంలో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఉదయం ఈశ్వరాంబ చిత్రపటానికి అష్టోత్తర శతనామావళితో కూడిన పూజలు నిర్వహించారు. అనంతరం బాల సత్యసాయి ప్రాంగణం నుంచి బాలవికాస్ పిల్లలు, సమితి సభ్యులు ఈశ్వరాంబ, సత్యసాయిబాబా చిత్రపటంతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం భగవాన్ సత్యసాయి గురుచరణ భజన మందిరంలో బాలవికాస్ పిల్లలచే వారి తల్లులకు పాదపూజ, స్వామివారికి అష్టోత్తర పూజ, మహా మంగళహారతి కార్యక్రమాలు కొనసాగాయి. సాయంత్రం భజన మందిరంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.


బాల సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

# మోదీ రాకతో బీజేపీపరంగా వీస్తున్న గాలి...


హరిశ్చంద్ర ఘాట్ ప్రాంతంలో ప్రచారం చేస్తూ ప్రజలకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్న ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి

**బళ్లారి, మే 06, ప్రభాతవార్త ;** బళ్లారిలో చేపట్టిన అభివృద్ధి కార్యాలను వరిగణించి బీజేపీకి ఓటు వేయాలని నగర ప్రజలు నిర్ణయించారు. శుక్రవారంనాడు ప్రధాని నరేంద్రమోదీ బళ్లారికి వచ్చి బహిరంగసభలో ప్రసంగించి వెళ్లిన అనంతరం బీజేపీ పరంగా జిల్లాలో గాలి వీస్తున్నదని, నగర బీజేపీ అభ్యర్థి, ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి తెలిపారు. స్థానిక హరిశ్చంద్రఘాట్ తదితర ప్రాంతాల్లో ప్రచారం చేపట్టి మాట్లాడిన ఆయన, ప్రజలకు డబ్బు, కానుకలు పంచిపెట్టి మేము ఓట్లు అడగమని, తమది అభివృద్ధి మంత్రమని, నగరంలో అభివృద్ధి చేసిన కాంక్రీట్ రోడ్లు, మెయిన్ రోడ్ల విస్తరణ, 24 గంటల తాగునీటి యోజన, నిరుపేదలకు ముంద్రగి ఆశ్రయ యోజన, ఇలా అనేక అభివృద్ధి కార్యాలు చేశామని పేర్కొన్నారు. ముమ్మందు ప్రధాని చెప్పినట్లుగా ఎయిర్‌పోర్టు నిర్మాణం, రింగు రోడ్డు, బైపాస్ రోడ్డు నిర్మించి నగరంలో ట్రాఫిక్ ఒత్తిడిని తగ్గిస్తామని చెప్పారు. కావునా డబుల్ఇంజన్ ప్రభుత్వానికి బీజేపీ కమలం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంలో స్థానికులు గాలి సోమశేఖర్‌రెడ్డిని చుట్టుముట్టి సమస్యలను వివరించారు.

# మోకాలో నాగేంద్ర పరంగా దళిత నాయకుల ప్రచారం


మోకాలో అభ్యర్థి నాగేంద్ర పరంగా దళిత నాయకులచే ప్రచారసభ నిర్వహించినప్పటి దృశ్యం

**బళ్లారి, మే06, ప్రభాతవార్త ;** రూరల్ క్షేత్రం కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బి.నాగేంద్ర పరంగా దళిత నాయకుడు, కాంగ్రెస్ జిల్లా ప్రచార సమితి అధ్యక్షుడు ముంద్రగి నాగరాజ్, డీఎస్ఎస్ నాయకుడు గోవర్ధన్ తదితరులు విస్తృత ప్రచారం చేపట్టారు. మోకా పట్టణంలోని వాడవాడలా సంచరించి ముఖ్యంగా దళిత ప్రాంతాల్లో పర్యటించి వారందరితో సభ జరిపి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మన అభ్యర్థి నాగేంద్రను గెలిపించాలని దళితులకు విజ్ఞప్తి చేశారు. బీజేపీ పాలనలోని రాష్ట్రాల్లో దళితులపై జరుగుతున్న దౌర్జన్యాల గురించి వివరించిన ఆయన, ఈసారి రాష్ట్రంలో కాంగ్రెస్ పరంగా ప్రజలు మొగ్గు చూపుతున్నారని, ప్రజాప్రతినిధిగా, ఎమ్మెల్యేగా నాగేంద్ర నియోజకవర్గంలో అభివృద్ధి ఎలా చేశారనేది మీకందరికీ తెలుసునని, ఈసారి తిరిగి ఆయనను ఎమ్మెల్యేగా గెలిపించాల్సిన బాధ్యత మీదేనని ముంద్రగి నాగరాజ్ వారికి సూచించారు. ఈ సందర్భంలో నాయకులు హెచ్.వీరభద్రప్ప, హెచ్.హొన్నేష్, కుమార్, ఉమేష్, ఎ.కె.నాగరాజ్, హులుగప్ప, టి.దుర్గప్ప, జంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 1222 పోలింగ్ కేంద్రాలు

## - 5,815 మంది సిబ్బంది నియామకం

## - జిల్లాధికారి, జిల్లా ఎన్నికల అధికారి పవన్‌కుమార్ మాలపాటి


పత్రికాగోష్టిలో మాట్లాడుతున్న జిల్లాధికారి, జిల్లా ఎన్నికల అధికారి పవన్‌కుమార్ మాలపాటి

**బళ్లారి, మే06, ప్రభాతవార్త ;** రాష్ట్ర విధానసభ సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి బళ్లారి జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఈనెల 10వ తేదీన ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు శాంతియుతంగా పోలింగ్ జరిగేందుకు జిల్లా యంత్రాంగం అవసరమైన అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు జిల్లాధికారి, జిల్లా ఎన్నికల అధికారి పవన్‌కుమార్ మాలపాటి తెలిపారు. తన కార్యాలయంలో శనివారంనాడు జిల్లా ఎన్నికలకు సంబంధించి వివరాలు తెలిపారు. జిల్లాలో మొత్తం కొత్తగా చేరిన ఓటర్లతో పాటు 11,52,411 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు పేర్కొన్నారు. ఇందుకోసం 1222 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, ఎన్నికల విధుల్లో 5815 మంది అధికారులు, సిబ్బందిని తగు శిక్షణ కల్పించి నియమించినట్లు చెప్పారు. భారత ఎన్నికల కమీషన్ మార్గదర్శకం మేరకు మే 10న బుధవారం పోలింగ్, మే 13 శనివారంనాడు ఓట్ల లెక్కింపు కార్యం జరుగుతుంది. ఇప్పటికే ఓటర్ల తుది జాబితాలో పేర్కొన్న విధంగా జిల్లాలో 5,67,319 మంది పురుషులు, 5,84,920 మంది మహిళా ఓటర్లు తమ 172 ట్రాన్స్‌జెండర్‌ల ఓటర్లతో కలిపి మొత్తం 11,52,411 మంది ఓటర్లు పోలింగ్‌లో పాల్గొంటారన్నారు. కొత్తగా ఓటర్ల జాబితాలో 39,359 మంది యువ ఓటర్లు జాబితాలో చేరినట్లు, వీరంతా మొదటిసారిగా తమ ఓటు హక్కు వినియోగించుకుంటారు. రాష్ట్రంలోని అధిక యువ ఓటర్లను ఓటర్ల జాబితాలో నమోదుపరిచిన ఘనత జిల్లాకు దక్కిందని చెప్పారు. ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 1222 పోలింగ్ కేంద్రాలకు 2445 బ్యాలెట్ యూనిట్లు, 1716 కంట్రోల్ యూనిట్‌లు, 1857 వీవీప్యాట్‌లను వినియోగించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని రూరల్ పరిధిలో 676 పోలింగ్ కేంద్రాలు, నగర, పట్టణ ప్రాంతాల్లో 515 పోలింగ్ కేంద్రాలు స్థాపించినట్లు, కంప్లీ-240, సిరుగుప్ప-227, బళ్లారి రూరల్-242, బళ్లారి సిటీ-262, సండూరు క్షేత్రం-251 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు, జిల్లావ్యాప్తంగా మొత్తం 295 సెన్సిటివ్, 73 హైపర్ సెన్సిటివ్ కేంద్రాలుగా గుర్తించినట్లు జిల్లాధికారి తెలిపారు. ఈసారి జరిగే ఎన్నికలకు సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు వీలుగా బస్సులు, మినీ బస్సులు, ట్రాక్స్ వాహనాలతో కలిపి మొత్తం 316 వాహనాలు వినియోగించనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 29 నుంచి మే 1వ తేదీ వరకు 80 సంవత్సరాలకు పైబడిన ఓటర్లలతో పాటు అంగ వికలాంగులైన ఓటర్ల ఇంటికి వెళ్లి పోలింగ్ కార్యాన్ని చేపట్టగా, వారి ఇళ్ల వద్దే పోలింగ్ చేసేందుకు నమోదు చేసుకున్న వృద్ధులు, దివ్యాంగులు, 277 ఓటర్లలో 254 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నట్లు తెలిపారు. పోలింగ్ ప్రక్రియ పూర్తి అయిన అనంతరం ఆయా పోలింగ్ కేంద్రాల నుంచి ఈవీఎం యంత్రాలను భద్రంగా పోలీస్ భద్రతతో ఓట్ల లెక్కింపు కేంద్రమైన నగరంలోని ఆర్‌వైఎంసీ ఇంజనీరింగ్ కాలేజీలో ప్రత్యేక గదిలో పెట్టేందుకు వ్యవస్థ చేసినట్లు, ఈనెల 13వ తేదీన ఓట్ల లెక్కింపు కార్యం ఇదే కాలేజీలో జరుగుతుందన్నారు. ఈ సందర్భంలో జిల్లా ఎస్పీ రంజిత్‌కుమార్ బండారు మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల కోసం భద్రతకై 1338 పోలీసు అధికారులు, సిబ్బందిని నియమించినట్లు, సుమారు 3,500 మంది పోలీస్ సిబ్బందిని ఎన్నికల బందోబస్తుకై వినియోగించనున్నట్లు వివరించారు. అలాగే మే 13న ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపిన ఆయన 4 డీయస్పీలు, 12 సీఐలు, 13 ఎస్ఐలు, 90 ఏఎస్ఐలు, 484 హెచ్‌సీలు, పోలీస్ కానిస్టేబుళ్లు, 20 మహిళా పోలీసులు, 4 డీఏఆర్, 3 కేఎస్ఆర్ పోలీస్ బెటాలిన్ల అధికారులు, సిబ్బందిని నియమించినట్లు వివరించారు. ఈ సందర్భంలో జెడ్పీ సీఈఓ రాహుల్‌శరణప్ప పాల్గొన్నారు.

# విశ్వభారతి పాఠశాల నందు పది పరీక్షలలో విద్యార్థుల ప్రతిభ


విద్యార్థిని, విద్యార్థులను అభినందస్తున్న దృశ్యం

**ధర్మవరం, మే 6, ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన స్థానిక రిజ్వాన్ విశ్వ భారతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు పది ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన 14 మంది విద్యార్థులను అభినంధించారు. అందులో 11 మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ శ్రేణిలో హర్షంత్ కుమార్ 553, ఐశ్వర్య 544, కె.ప్రీతి 522 పాఠశాల టాపర్స్‌గా నిలిచారు. ఈ సందర్భంగా ప్రతిభ చాటిన విద్యార్థిని, విద్యార్థులకు చైర్మెన్ రిజ్వాన్ బాషా అభినంధించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎస్.షేకున్, వైస్ ప్రిన్సిపాల్ డి.రమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో బాలికలదే హవా


చందన

**అనంతపురం రూరల్, మే06ప్రభాతవార్త:** పదవ తరగతి ఫలితాల్లో అనంత రూరల్ మండలంలో బాలికలే హవా కనబరిచారు. అనంత రూరల్‌లో 11 జెడ్పిహెచ్ స్కూల్ ఉంటే అందులో 7 మంది బాలికలే అధిక మార్కులు సాధించారు. తాటిచెర్ల స్కూల్‌లో 26 మంది విద్యార్థులు పరీక్షలు రాయగ 9 మంది పాస్ వీరిలో దివ్య అనే బాలిక 425 మార్క్ సాధించి, స్కూల్ ప్రథమ స్థానంలో నిలిచింది. తపోవనం స్కూల్‌లో 97 మంది విద్యార్థులు పరీక్షలు రాయగ 51 మంది పాస్ వీరిలో జయలక్ష్మి అనే బాలిక 566 మార్క్‌లు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. సిండికేట్‌నగర్ స్కూల్‌లో 54 మంది మంది విద్యార్థులు పరీక్షలు రాయగ 30 మంది పాస్ వీరిలోతరుణ్ అనే బాలుడు 530 మార్క్‌లు సాధించి ప్రథమ స్థానంలో నిలిచాడు. కురుకుంట స్కూల్‌లో 81 మంది విద్యార్థులు పరీక్షలు రాయగ 79 మంది పాస్ వీరిలో మహలక్ష్మి యాదవ్, స్వప్న అనే బాలికలు 575 మార్క్‌లు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. కురుకుంట లోని కెజిబిజీ స్కూల్‌లో 38 మంది విద్యార్థులు పరీక్షలు రాయగ 20 మంది పాస్ వీరిలో గీత అనే బాలిక 559 మార్క్‌లు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. ఆలమూరు స్కూల్‌లో 12మంది విద్యార్థులు పరీక్షలు రాయగ 8 మంది పాస్ వీరిలో జగదీష్ అనే బాలుడు 467 మార్క్‌లు సాధించి ప్రథమ స్థానంలో నిలిచాడు, రుద్రంపేట స్కూల్‌లో 49 మంది విద్యార్థులు పరీక్షలు రాయగ 24 మంది పాస్ వీరిలోపావని అనే బాలిక 507 మార్క్‌లు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. పాపంపేట స్కూల్‌లో 62మంది విద్యార్థులు పరీక్షలు రాయగ 33 మంది పాస్ వీరిలో రజిత అనే బాలిక 522 మార్క్‌లు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. కందుకూరు స్కూల్‌లో 25 మంది విద్యార్థులు పరీక్షలు రాయగ 17 మంది పాస్ వీరిలో ప్రశాంత్ అనే బాలుడు 531 మార్క్‌లు సాధించి ప్రథమ స్థానంలో నిలిచాడు. మన్నీల స్కూల్‌లో 25 మంది విద్యార్థులు పరీక్షలు రాయగ 10 మంది పాస్ వీరిలో రవితేజ అనే బాలుడు 402 మార్క్‌లు సాధించి ప్రథమ స్థానంలో నిలిచాడు. చియ్యేడు స్కూల్‌లో 70 మంది విద్యార్థులు పరీక్షలు రాయగ 30 మంది పాస్ వీరిలో చందన అనే బాలిక 573 మార్క్‌లు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది.

# 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థుల దుందుబి


సంబరాలు జరుపుకుంటున్న శ్రీ చైతన్య విద్యార్థులు

**అనంతపురం న్యూటౌన్, మే 6 ప్రభాతవార్త :** శనివారం వెలువడిన 10వ తరగతి పరీక్ష ఫలితాలలో శ్రీ చైతన్య విద్యార్థులు జిల్లాలోనే అత్యధిక మార్కులు సాధించి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారని శ్రీ చైతన్య విద్యా సంస్థల ఏజీఎం సుబ్బారెడ్డి తెలిపారు. ఈసందర్భంగా స్థానిక కమ్మభవనం సమీపంలోని శ్రీ చైతన్య సిఅండ్ ఎం బ్యాచ్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ ఉమ్మడి జిల్లాలో 600కిపైగా అన్ని పాఠశాలలకు చెందిన 34 మంది విద్యార్థులు 590 మార్కులకుపైగా సాధజంచగా అందులో 21 మంది విద్యార్థులు అనగా 62 శాతం మంది శ్రీచైతన్య స్కూల్స్‌కు చెందిన వారని హర్షాతిరేకం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విశ్వనాథ్, తభసుమ్, కలందర్, సమీనాఖాన్, పర్వీన్‌భాను, నేత్రావతి, శాంతి, శ్రీదేవి, స్వరూప కోఆర్డినేటర్ రాధాకృష్ణ, తిరుమలేష్, శ్రీనివాస్, డీన్లు, శ్రీనివాస్‌రెడ్డి, సిరాజుద్దీన , రిషిభలా, అప్పలనాయుడు, రవికుమార్, అప్పాలరెడ్డి, ఎంఎస్ఎన్ సత్యనారాయణ, చంద్ర మోహన్, గంగాధర్, చంద్రమోహన్, అరుణ్ కిరణ్, సతీష్, ఓబిరెడ్డి, ఖరీముల్లా, దరియా వాలి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్‌సి ఫలితాల్లో బృహస్పతి విద్యార్థుల ప్రతిభ


బృహస్పతిలో ఎస్ఎస్‌సి ఫలితాల్లోని మంచి మార్కులు సాధించిన విద్యార్థులు

**అనంతపురం న్యూటౌన్, మే 6 ప్రభాతవార్త :** అనంతపురం సంగమేష్ నగర్ బృహస్పతి విద్యానికేతన్‌లో 10 తరగతి ఫలితాల్లో విషయం సాధించిన విద్యార్థులు కె.గురు చరణ్ 556 టిఎస్. రాఫజయా తస్లీవ్ 556, ఎం.జ్యోతిప్రకాష్ 553, టిడి సాయివైష్ణవి 549, వై.సాయి మౌనిక 544, బి.భవాని 529, ఎం.భావన 503 మార్కులు సాధించారు. మొత్తం 20 మంది విద్యార్థులలో 500 మార్కులు పైగా 08 మంది విద్యార్థులు విజయం సాధించారు. అందుకుగాను పాఠశాల కరస్పాండెంట్ ఎస్.రవిశంకర్ ప్రసాద్ విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయులకు, పిల్లల తల్లి దండ్రులకు అభినందనలు తెలిపారు.

# ఎస్ఎస్‌సి ఫలితాల్లో మాంటిస్సోరి ప్రభంజనం


10వ తరగతి విద్యార్థులతో మాంటిస్సోరి సిబ్బంది

**అనంతపురం న్యూటౌన్, మే 6 ప్రభాతవార్త :** స్థానిక సంగమేష్ నగర్, గుత్తిరోడ్డు లోని మాంటిస్సోరి పాఠశాలలో విద్యార్థులు ఎస్ఎస్‌సి పరీక్షలలో అత్యధికంగా 578 మార్కులతో 88.2 శాతం ప్రథమ శ్రేణి ఉత్తీర్ణతతో ప్రభంజనం సృష్టించారు. జి.మహ్మద్ తౌషిప్ 578 మార్కులు, ఎన్ఎం మురళీ కృష్ణ, 575, వి.సాయి పవన్ 572, కె.హరిప్రియ 571, సి.రోహిత్‌సాయి-570 మార్కులు సాధించగా, 550 మార్కులు, ఆపైన 5గురు, 550 మార్కులు, ఆపైన 22 మంది 500 మార్కులు, ఆపైన 41 మంది, 400 మార్కులు ఆపైన 60 మంది, 360 మార్కులు ఆపైన, 127 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠవాలల కరస్పాండెంట్ సి.సూర్యనారాయణరెడ్డి, కార్యదర్శి కె.మాధవి, ప్రిన్సిపాల్ కె.పద్మావతి, ఎ.రమాదేవి, ఉపాధ్యాయులు అభినందించారు.

# బిసి కమిటీలు తొందరగా పూర్తి చేయండి

## - రానున్న ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ గెలుపుకు కృషి చేద్దాం

## - మాజీ మంత్రి బిసి నేత కొల్లు రవీంద్ర


బిసి నేతలు సమావేశమైన దృశ్యం

**శింగనమల, మే 6 ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి బిసి కమిటీలను పూర్తి చేయాలని మాజీ మంత్రి బిసి నేత కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శనివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బిసి సాధికార సమితి పాలేకరిల సమావేశంలో టిడిపి బిసి సెల్ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ గురిగింజ కుంట శివప్రసాద్ నాయుడు, ముఖ్య అతిథిగా మాజీ మంత్రి బిసి నేత కొల్లు రవీంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాష్ట్ర వ్యాప్తంగా బిసి కమిటీ పూర్తి చేయాలని, రానున్న ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ విజయానికి కృషి చేద్దామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గురుమూర్తి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాఘవేంద్ర, వడ్డెర సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వెంకట్, రాజంపేట పార్లమెంట్ టీడీపీ బిసి కన్వీనర్ పులసర శివప్పనాయుడు, చిత్తూరు దేవమ్మ, శింగనమల మాజీ జడ్పిటిసి షాలిని, మాజీ మండల కన్వీనర్ చితంబర దొర, పాలె గోవర్ధన్‌రాజు, చింతలనాయుడు, సుధాకర్‌నాయుడు, రఘుపతినాయుడు, మురళీ నాయుడు, గురిగింజ కుంటరెడ్డి, మల్లప్పనాయుడు, శివశంకర్, శబరీష్, జీవన్‌నాయుడు పాల్గొన్నారు.

# పది పరీక్షా ఫలితాల్లో చతికిలపడ్డ ప్రభుత్వ పాఠశాలలు..!

- గత ఏడాదితో పోలిస్తే కాస్త మెరుగుపడిన పరీక్షా ఫలితాలు
- రెసిడెన్షియల్, గురుకులాల్లోనూ నమోదుకాని 100శాతం ఉత్తీర్ణత
- 579 మార్కులతో మండల టాపర్‌గా నిలిచిన ఎస్.పవన్‌కిషోర్
- కేవలం 14.3శాతం ఉత్తీర్ణతతో చివరి స్థానంలో నింబగల్లు జెడ్పీహెచ్ఎస్


పవన్ కిషోర్,శశాంక్,యాసిన్ తాజ్ ,మహబూబ్ సోయల్ ,అభిరామ్,దాసరి శీనా


భావన ,హర్షవర్ధన్, విష్ణువర్ధన్,జయశ్రీ,ప్రత్యూష,సింధు,

**ఉరవకొండ, మే 6 ప్రభాతవార్త :** 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉరవకొండ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు చతికిలపడ్డాయి. 17 పాఠశాలలకు చెందిన 969 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 468 మంది ఉత్తీర్ణత సాధించగా 48.29 ఉత్తీర్ణత నమోదైంది. గత ఏడాది 33.40శాతం ఉత్తీర్ణత నమోదుగా ఈసారి ఫలితాలు మెరుగుపడినా ఒక్క రెసిడెన్షియల్, గురుకుల పాఠశాలలోనూ 100శాతం ఉత్తీర్ణత నమోదు కాకపోవడం విశేషంగా చెప్పాలి. ఫలితాల్లో కేవలం 14.3శాతం ఉత్తీర్ణతతో నింబగల్లు జెడ్పీ హైస్కూల్ చివరిస్థానంలో నిలువగా పెన్నహోబిళం బాలుర గురుకుల పాఠశాల 97.4శాతం ఉత్తీర్ణతతో మొదటి స్థానంలో నిలిచింది. వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలో నిర్వహిస్తున్న పెన్నహోబిళం బాలుర గురుకుల పాఠశాలకు చెందిన ఎస్.పవన్‌కిషోర్ 579 మార్కులతో మండల టాపర్‌గా నిలువగా అదే పాఠశాలకు చెందిన ఎస్.శశాంక్ 568 మార్కులతో ద్వితీయ స్థానంలోనూ, ఉరవకొండలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన కె.టి.యాసిన్ తాజ్ 562 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచింది. వివరాల్లోకి వెళితే... పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 159 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 60 మంది ఉత్తీర్ణులుకాగా 38శాతం ఉత్తీర్ణత నమోదైంది. పాఠశాలకు చెందిన కె.టి.యాసిన్ తాజ్ 562 మార్కులతో మొదటి స్థానంలో నిలువగా, మహమ్మద్ సోహిల్ 561 మార్కులతో ద్వితీయ, ఎన్.మహమ్మద్ మజ్‌హర్ అలీ 510 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచాడు. జెడ్పీ సెంట్రల్ ఉన్నత పాఠశాలకు చెందిన 132 మంది పరీక్ష రాయగా 55 మంది ఉత్తీర్ణులుకాగా 41.7శాతం ఉత్తీర్ణత నమోదైంది. దాసరి శీనా 544 మార్కులతో మొదటి స్థానంలో నిలువగా, హర్షవర్ధన్ 535 మార్కులతో ద్వితీయ, కె.కార్తీక్ 533 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచాడు. జెడ్పీ బాలికోన్నత పాఠశాలకు చెందిన 32మంది పరీక్షలు రాయగా 24 మంది ఉత్తీర్ణులుకాగా 75.0శాతం ఉత్తీర్ణత నమోదైంది. గౌసియా 534 మార్కులతో మొదటి స్థానంలో నిలువగా, ఫరత్ 499 మార్కులతో ద్వితీయ, పి.యం.సుల్తానా 485 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. నెరమెట్ల జెడ్పీహెచ్ఎస్ చెందిన 39 మంది పరీక్ష రాయగా 10 మంది ఉత్తీర్ణులుకాగా 25.6శాతం ఉత్తీర్ణత నమోదైంది. యం.వర్షిత 524 మార్కులతో మొదటి స్థానంలో నిలువగా పి.ఉష 507 మార్కులతో ద్వితీయ, తులసి 401 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచింది. నింబగల్లు జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన 14 మంది పరీక్ష రాయగా కేవలం ఇద్దరు ఉత్తీర్ణులుకాగా 14.3శాతం ఉత్తీర్ణత నమోదైంది. కె.హరి 429 మార్కులతో మొదటి స్థానంలో నిలువగా, ఆర్.దీపిక 423 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది. మోపిడి జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన 46మంది పరీక్షలు రాయగా 16 మంది ఉత్తీర్ణులుకాగా 34.8శాతం ఉత్తీర్ణత నమోదైంది. వి.మానస 505 మార్కులతో మొదటి స్థానంలో నిలువగా, జ్ఞానేశ్వర్ 457 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచాడు. ఆమిద్యాల జెడ్పీహెచ్ఎస్‌కుచెందిన 80మంది పరీక్షలురాయగా 25మంది ఉత్తీర్ణులుకాగా 31.3శాతం ఉత్తీర్ణత నమోదైంది. సి.అనుష 467 మార్కులతో మొదటి స్థానంలో నిలువగా, ఎస్.అప్సా 465 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది. రాకెట్ల జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన 57 మంది పరీక్ష రాయగా 20 మంది ఉత్తీర్ణులుకాగా 35.1శాతం ఉత్తీర్ణత నమోదైంది. బి.చందు 490 మార్కులతో మొదటి స్థానంలో నిలువగా యం.ప్రణీత 462 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది. పి.కౌకుంట్ల జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన 34 మంది పరీక్ష రాయగా 11 మంది ఉత్తీర్ణులుకాగా 32.4శాతం ఉత్తీర్ణత నమోదైంది. వై.నందకిషోర్ 486 మార్కులతో మొదటి స్థానంలో నిలువగా వరకుమార్ 408 మార్కుతో ద్వితీయ, లహరి 389 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచింది. వై.రాంపురం జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన 36 మంది పరీక్ష రాయగా 13 మంది ఉత్తీర్ణులుకాగా 36.1శాతం ఉత్తీర్ణత నమోదైంది. మంజునాథ్ 425 మార్కులతో మొదటి స్థానంలో, రవీంద్ర 379 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచాడు. జెడ్పీహెచ్ఎస్ బూదగవికు చెందిన 16 మంది పరీక్షలు రాయగా నలుగురు ఉత్తీర్ణులుకాగా 25.0శాతం ఉత్తీర్ణత నమోదైంది. సి.డి.ఆదర్శ్ 414 మార్కులతో మొదటి స్థానంలో, నవీన్ 380 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచాడు. జెడ్పీహెచ్ఎస్ వెలిగొండ పాఠశాలకు చెందిన 24 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 9 మంది ఉత్తీర్ణులుకాగా 37.5శాతం ఉత్తీర్ణత నమోదైంది. యం.గీత 412 మార్కులతో మొదటి స్థానంలో నిలిచింది. చిన్నముష్టూరులోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలకు చెందిన 75 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 45 ఉత్తీర్ణులుకాగా 60.0శాతం ఉత్తీర్ణత నమోదైంది. జి.భావన 544 మార్కులతో మొదటి స్థానంలో నిలువగా, యం.విష్ణువరుణ్ 508 యార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచాడు. కేజీబీవీకు చెందిన 34 మంది విద్యార్థినులు పరీక్ష రాయగా 19 మంది ఉత్తీర్ణులుకాగా 55.9శాతం ఉత్తీర్ణత నమోదైంది. జయశ్రీ 506 మార్కులతో మొదటి స్థానంలో నిలువగా, డి.అనూష 482 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది. గిరిజన బాలికల గురుకులం నుంచి 35 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 13 మంది ఉత్తీర్ణులుకాగా 37.1శాతం ఉత్తీర్ణత నమోదైంది. హరిత 465 మార్కులతో మొదటి స్థానంలో నిలువగా మేఘన 443 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది. సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంకు చెందిన 79 మంది విద్యార్థినులు పరీక్షలు రాయగా 67 మంది ఉత్తీర్ణులుకాగా 84.8శాతం ఉత్తీర్ణత నమోదైంది. జె.చరిత 536 మార్కులతో మొదటి స్థానంలో నిలువగా బి.రేణుక 521 మార్కులతో ద్వితీయ, కె.సౌమ్య 513 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచింది. కొనకొండ్లలోని పెన్నహోబిళం బాలుర గురుకుల పాఠశాలకు చెందిన 77 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 75 మంది ఉత్తీర్ణులుకాగా 97.4శాతం ఉత్తీర్ణత నమోదైంది.

# అభివృద్ధిలో మండలాన్ని ప్రథమ స్థానంలో నిలపాలి

## - రాప్తాడు ఎంపిపి


మాట్లాడుతున్న ఎంపిపి

**రాప్తాడు, మే 6 ప్రభాతవార్త :** రాప్తాడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ సాల్మన్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచులు వారి గ్రామాల్లో ఉన్న సమస్యలను సభలో అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. బొమ్మేపర్తిలో పంచాయితీ బోరుకు సంబంధించి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ తరచూ మరమ్మత్తులకు గురవుతోంది. అధికారులు దీనిపై దృష్టి సారించాలన్నారు.

06ATP27_06ATP27.qxd 06-05-2023 PM 11:40 Page 1



## పదిలో నిరాశపరచిన ప్రభుత్వ పాఠశాలలు

- మండలం మొత్తం 64.14శాతం మాత్రమే
- వందశాతం ఉత్తీర్ణతలో షిర్డీసాయి హైస్కూల్



పదవతరగతిలో ప్రథమస్థాంలో నిలిచిన దేవేంద్ర

**బత్తలపల్లి, మే 6 ప్రభాతవార్త :** పదవతరగతి ఫలితాలలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్దులు ఉత్తీర్ణతలో నిరాశపరిచారు. ప్రైవేటు పాఠశాలల్లో షిర్డిసాయి వందశాతం ఉత్తీర్ణతతో పాటు మండలంలోనే ప్రథమస్ధానంలో ఓ విద్యార్ది ఉత్తీర్ణుడయ్యాడు. శనివారం విద్యాశాఖా మంత్రి విడుదల చేసిన ఫలితాలలో మాల్యవంతం, నల్లబోయనపల్లి , కేజీబివిలు 60శాతంపైన ఉత్తీర్ణత సాధిస్తే, బత్తలపల్లి బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలు, రామాపురం ఉన్నత పాఠశాలలు 60శాతం లోపు ఉత్తీర్ణతతో నిరాశపరిచాయి. ప్రైవేటు పాఠశాలల్లో షిర్డీసాయి హైస్కూల్ వందశాతంతో ప్రథమ స్ధానంలో నిలవగా 93.75శాతం ఉత్తీర్ణతతో విజ్ఞానభారతి హైస్కూల్ రెండవ స్ధానంలో నిలిచింది. బత్తలపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో 87మందికి గాను 45మంది ఉత్తీర్ణులైనారు. బాలికల ఉన్నత పాఠశాలలో 87మందికి గాను 49మంది, ఉత్తీర్ణులు మాల్యవంతం ఉన్నత పాఠశాలలో 25మందికి గాను 18మంది, రామాపురం ఉన్నత పాఠశాలలో 19మందికి గాను 11మంది ఉత్తీర్ణులు, నల్లబోయనపల్లి ఉన్నత పాఠశాలలో 16మందికి గాను 11మంది ఉత్తీర్ణులు, కేజీబివిలో 34మందికి గాను 22మంది ఉత్తీర్ణులు, అదే ప్రైవేటు పాఠశాలల్లో షిర్డీసాయి ఉన్నత పాఠశాలలో 16మందికి గాను 16మందిలో వంద శాతం, శ్రీ జ్యోతి హైస్కూల్‌లో 35మందికి 27మందితో 77.14శాతం, విజ్ఞానభారతి హైస్కూల్‌లో 16మందికి గాను 15మందితో 93.75శాతం, విజేత హైస్కూల్‌లో 8మందికి గాను6మందితో 75శాతం ఉత్తీర్ణత లభించింది. మండలం మొత్తం 343మందికి గాను 220మంది ఉత్తీర్ణులు కాగా 64.14శాతం ఉత్తీర్ణత సాధించింది. మండల టాపర్‌గా షిర్డీసాయి హైస్కూల్ విద్యార్ది బి. దేవేంద్ర 576మార్కులతో నిలవగా, విజ్ఞానభారతి హైస్కూల్ విద్యార్థిని వి. నిరీషా 572మార్కులతోనూ, మాల్యవంతం ఉన్నత పాఠశాల విద్యార్థిని సంధ్య 571 మార్కులతో ద్వితీయ స్ధానం, శ్రీ జ్యోతి హైస్కూల్ విద్యారిని సాధియా 565మార్కులు, బత్తలపల్లి బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని అనూష 565మార్కులతో తృతీయ స్ధానంలో నిలిచారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్ధానాలతో పాటు ఉత్తీర్ణులైన విద్యార్దులను అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు శుబాకాంక్షలు తెలిపారు.

## ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించండి- పరిటాల శ్రీరాం



రాములమ్మను పరామర్శిస్తున్న పరిటాల శ్రీరాం

**బత్తలపల్లి, మే 6 ప్రభాతవార్త :** అనారోగ్యానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న పోట్లమర్రికి చెందిన వారిని పరామర్శించి వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలని సూచించిన టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరాం. మండలం లోని పోట్లమర్రి గ్రామానికి చెందిన ఈడిగ తరుణ్‌గౌడ్, రాములమ్మలు అనారోగ్యంతో ఇంటివద్దనే వుండి విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరాం గ్రామానికి చేరుకుని వారిని వారి ఇంటి వద్ద పరామర్శించారు. వారి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని సకాలంలో మంచి ఆరోగ్యం తీసుకుంటూ జాగ్రత్త వహించాలన్నారు. వైద్యులు సూచించిన మేర మందులు వేసుకోవాలన్నారు. ఆయన వెంట క్లస్టర్ ఇంచార్జ్ సురేంద్రనాయుడు, రాఘవంపల్లి శీనా తదితరులు వున్నారు.

## మహాత్మా బ్యోతిభా పూలే గురుకులంలో 96శాతం

- మొదటి స్ధానంలో జి. సుదర్శన్



గురుకుల పాఠశాలలో ప్రథమస్థానంలో నిలిచిన సుదర్శన్

**బత్తలపల్లి, మే 6 ప్రభాతవార్త :** మండలకేంద్రంలోని శ్రీ మహాత్మా జ్యోతిభా పూలే గురుకుల పాఠశాలలో పదవ తరగతి ఫలితాలలో 96శాతం ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపాల్ సత్యనారాయణ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ పాఠశాల నుండి 70మంది విద్యార్దులు పదవతరగతి పరీక్షలు రాయగా అందులో 67మంది వివిధ స్ధానాలలో ఉత్తీర్ణులయ్యారన్నారు. దీంతో పాఠశాల 97శాతం ఉత్తీర్ణత సాధించిన్నారు. ప్రథమ స్ధానంలో జి. సుదర్శన్ 538 మార్కులతో, 536మార్కులతో హేమంత్ ద్వితీయ, 513మార్కులతో నిహంత్ తృతీయ స్ధానంలో నిలిచారు. వారిని ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

## తిరుమణిలో జోరుగా జెడిఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం



ఎన్నికల ప్రచారాన్ని చేస్తున్న జెడిఎస్ నాయకులు

**పావగడ, మే 6 ప్రభాతవార్త :** మే 10న జరగబోయే సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం పావగడ నియోజకవర్గంలోని నాగలమ డక హోబిళి తిరుమణి గ్రామ పంచాయితీలోని వివిధ గ్రామాల్లో జెడిఎస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డి కుమారస్వామి, రాష్ట్ర అభివృద్ధి కోసం పేదరిక నిర్మూలన కోసం ప్రవేశ పెట్టిన పంచరత్న యోజనాల గురించి ఇంటింటికీ వివరిస్తూ తమ అభ్యర్థి కె.ఎం.తిమ్మరాయప్పను ఆశీర్వదించి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## గ్రంథాలయాలను సద్వినియోగపర్చుకోవాలి - ఎంపిడిఒ



పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

**గుత్తి, మే 6 ప్రభాతవార్త :** వేసవి సెలవుల్లో విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని విజ్ఞానవంతులు కావాలని ఎంపిడిఒ శ్రీనివాసులు ఆకాంక్షించారు. స్థానిక కార్యాలయంలో శనివారం ఆయన వేసవి విజ్ఞాన శిబిరాలు అన్న కార్యక్రమం పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 35 రోజుల పాటు జరిగే ఈ శిబిరాన్ని పది నుండి 15 సంవత్సరాలలోపు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పుస్తకాలు చదవడంతో లౌకిక జ్ఞానం పెంపొందుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తి, చెట్నేపల్లి గ్రంథాలయాల అధికారులు రామాంజినేయులు, వేణుగోపాల్‌నాయుడు పాల్గొన్నారు.

## కృష్ణ మందిరం నిర్మాణంకై ఎమ్మెల్యే వైవిఆర్ విరాళం



కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే విరాళం అందచేస్తున్న దృశ్యం

**గుత్తి, మే 6 ప్రభాతవార్త :** గుత్తి పట్టణ శివారు ప్రాంతంలోని తాడిపత్రిరోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న కృష్ణ మందిరం నిర్మాణానికి ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి విరాళం ప్రకటించారు. శనివారం ఆయన కమిటీ సభ్యులకు లక్ష 5 వేల రూపాయల చెక్కును అందచేశారు. నిర్మాణంకు తనవంతు చేయూత ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు శ్రీనివాసయాదవ్, ప్రవీణ్‌కుమార్, మల్లయ్య, రామచంద్ర, ఓబయ్య, రంగయ్య, ఏకాంతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్షల్లో 67 శాతం ఉత్తీర్ణత

**గుత్తి, మే 6 ప్రభాతవార్త :** 10వతరగతి ఫలితాల్లో గుత్తి మండల వ్యాప్తంగా 67 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖాధికారి రవినాయక్ తెలిపారు. 1333 మంది విద్యార్థులు హాజరు కాగా 903 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారన్నారు. రామానుజం ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ వంద శాతం ఉతీ ర్ణత సాధించిందన్నారు. ఎపిఆర్‌జెసి, సోషల్ వెల్‌ఫేర్ రజాపురం పాఠశాల 99 శాతం ఉత్తీర్ణత సాధించిందన్నారు. మహర్షి గురుకులకు చెందిన అంజలి అనే విద్యార్థిని 580/600 మార్కులు సాధించిందన్నారు. తొండపాడు ఉన్నత పాఠశాల కనిష్టంగా 30 శాతం ఉత్తీర్ణత సాధించింది.

## మద్యం అమ్ముతున్న వారిపై నాలుగు కేసులు - ఎస్‌ఐ లావణ్య

**అగళి, మే 6 ప్రభాతవార్త :** మండలంలో అక్రమ మద్యం అమ్మకం దారులపై ఎస్‌ఐ లావణ్య సిబ్బంది ఉక్కుపాదం మోపారు. ఈ నెల 3వ తేదిన ముత్తేపల్లికి చెందిన ముదుపన్న వద్ద 40 కర్ణాటక మద్యం పాకెట్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ లావణ్య తెలిపారు. అదే విధంగా 4వ తేదిన ఉల్లెకెరకు చెందిన తుకారం వద్ద రాజా విస్కీ, ఓల్డ్ టావెరిన్ తదితర మద్యం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. 5వ తేది మధూడి గ్రామానికి చెందిన హరీష్ నుంచి 43 రాజా విస్కీ మద్యం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. దొక్కలపల్లిలో శనివారం రోజు కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తుండగా శివలింగప్ప నుంచి క ర్ణాటక మద్యం స్వాధీనం చేసుకున్నట్లు ఆమె తెలిపారు. మండల వ్యాప్తంగా ఎస్‌ఐ లావణ్య ప్రత్యేకంగా అక్రమ మద్యం అమ్మకం దారులపై పేకాట దారులపై దాడులు నిర్వహిస్తున్నారు.

## దొక్కలపల్లిలో కార్డెన్ సెర్చ్

- అక్కడే దొరికిన మద్యం అమ్మకం దారు



కార్డెన్‌సెర్చ్ నిర్వహిస్తున్న సిఐ, ఎస్‌ఐ

**అగళి, మే 6 ప్రభాతవార్త :** మండల పరిధిలోని దొక్కలపల్లి గ్రామంలో ఎకై ్సజ్ సెబ్ సిఐ భార్గవరెడ్డి, ఎస్‌ఐ లావణ్య, ఏఎస్‌ఐలు శ్రీరాములు, బషీరు, జమేదార్ సూర్యప్రకాష్, కానిస్టేబుళ్లు శివన్న, రాజన్న, సిబ్బంది ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించగా అక్కడే మద్యం అమ్ముతున్న ఒక వ్యక్తి దగ్గర మద్యం దొరకడంతో పోలీసులు వాటిని స్వాధీనం చేసుకున్నారు. కర్ణాటక ఎన్నికల దృష్ట్యా అక్రమ మద్యం ఇక్కడికి చేరుతుందన్న ఉద్దేశ్యంతో కార్డెన్ సెర్చ్ నిర్వహించినట్లు ఎస్‌ఐ లావణ్య తెలిపారు.

## 10వ తరగతిలో వీరే మండల టాపర్లు



బసవరాజు | మేఘన | సేవంతి

**అగళి, మే 6 ప్రభాతవార్త :** 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మండల టాపర్లుగా మధూడికి చెందిన బసవరాజు 545 మార్కులు మధూడి ఉన్నత పాఠశాలలో చదువుతూ బిసి హాస్టల్ విద్యార్థి మండల టాపర్‌గా నిలవడం పై వార్డెన్ బాషా హర్షం వ్యక్తం చేశారు. అగళి ఆదర్శ పాఠశాలకు చెందిన మేఘన 537 మార్కులతో ఆదర్శ పాఠశాలలో మొదటి స్థానం సాధించింది. సేవంతి 543 మంచి మార్కులు సాధించి అటు తల్లిదండ్రులకు, ఇటు విద్యార్థులకు మంచి పేరు సంపాదించినట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ చక్రధర్, కెజిబివి ఎస్‌ఓ నాగరత్నలు హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా అగళి బిసి బాలుర వసతి గృహంలో చదువుతున్న 10 మంది విద్యార్థులకు గాను 10 మంది ఉత్తీర్ణత సాధించడంపై వార్డెన్ హర్షం వ్యక్తం చేశారు. ఇనగలూరు ఉన్నత పాఠశాలలో 61 మందికిగాను 52 మంది ఉత్తీర్ణత సాధించి 85 శాతం ఉత్తీర్ణత సాధించారు. మధూడి ఉన్నన పాఠశాలలో 58 మందికిగాను 40 మంది పాసై, అగళిలో 14 మందికిగాను 10 మంది ఉత్తీర్ణత సాధించారు. ఆర్‌జె హళ్లిలో 26 మందికిగాను 14 మంది, ఇరిగేపల్లిలో 17 మందికిగాను 10 మంది, బ్యాడిగెరలో 19మందికిగాను 16 మంది, అగళి ఆదర్శ పాఠశాలలో 92 మందికిగాను 71 మంది, కెజిబివిలో 31కిగాను 27 మంది ఉత్తీర్ణత సాధించారు. విష్ణు 536, బీరేగౌడ 524 ఇనగలూరు పాఠశాలకు చెందిన వారు బసవరాజు, నేత్రావతి 545, 543 మధూడి ఉన్నత పాఠశాలకు చెందిన వారు అగళి కల్పన 513, తేజజ్యోతి 511 మార్కులు సాధించారు. ఆర్‌జె హళ్లిలో రాకేష్ 466, ఇరిగేపల్లిలో లక్ష్మి, 467, పిబాయడిగెరలో కుందల 507, జగన్నాథ్ 498, ఆదర్శ పాఠశాల మేఘన 537, స్నేహ 514, కెజిబివి మేఘన 480, సోను 441, బసవరాజు 545, సేవంతి 543 మార్కులతో విద్యార్థులు 10వ తరగతిలో సత్తా చాటడంపై ఎంఈఓ గోపాల్ హర్షం వ్యక్తం చేశారు.

## 10వ తరగతి ఫలితాల్లో సోమందేపల్లి మండల వ్యాప్తంగా 65.58 శాతం విద్యార్థులు పాస్

- మండల టాపర్‌గా కె.జయశ్రీ 575

**సోమందేపల్లి, మే 6 ప్రభాతవార్త :** 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించి 65.58 శాతం బాలబాలికలు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ ఆంజినేయులు నాయక్ తెలిపారు. అందులో ప్రైవేట్ పాఠశాల క్రీస్తు జ్యోతికి చెందిన విద్యార్థి కె.జయశ్రీ 575 మార్కులతో మండల టాపర్‌గా నిలిచినట్లు ఆయన తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన పాఠశాల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చల్లాపల్లిలో 38 మంది విద్యార్థులకు గాను 25 మంది పాస్ కాగా 65.79 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. అదే విధంగా సోమందేపల్లిలో 270 మందికిగాను 165 మంది పాసై 61.11 శాతం, చాలకూరులో 97 మందికిగాను 45 మంది పాసై 46.39 శాతం, మండ్లిలో 26 మందికిగాను 20 మంది పాసై 76.92 శాతం, జూలకుంటలో 16 మందికిగాను 13 మంది పాసై 81.25 శాతం, మేకలపల్లిలో 20మందికిగాను 15 మంది పాసై 75 శాతం, ప్రభుత్వ పాఠశాల కెజిబివిలో 34 మందికిగాను 22 మంది పాసై 75 శాతం, అదే విధంగా ప్రైవేట్ పాఠశాలలైన క్రీస్తు జ్యోతి పాఠశాలలో 48 మందికిగాను 46 మంది పాసై 95.83 శాతం, విజ్ఞాన్ పాఠశాలలో 32 మందికిగాను 30 మంది పాసై 93.75 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ తెలిపారు. మండల వ్యాప్తంగా 65.58శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. మొదటి మూడు ర్యాంకులు పరిశీలిస్తే కె.జయశ్రీ క్రీస్తు జ్యోతి విద్యార్థి 575, అదే పాఠశాలకు చెందిన జి.జ్ఞానేశ్వర్ 571, విజ్ఞాన్ పాఠశాలకు చెందిన వి.రాజులోషన్ 544 మార్కులు సాధించి మండలంలో మొదటి మూడు స్థానాలు పొందినట్లు ఆయన తెలిపారు.

## కర్ణాటక రాష్ట్రంలో ఈసారి బిజెపిదే అధికారం

- కేంద్ర మంత్రి నారాయణ స్వామి ధీమా



రోడ్ షోలో పాల్గొన్న కేంద్ర మంత్రి నారాయణ స్వామి

**పావగడ, మే 6 ప్రభాతవార్త :** మే 10న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఈసారి కూడా కర్ణాటక రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాలను సాధించి అధికారంలోకి రావడం ఖాయమని కేంద్ర, మంత్రి నారాయణస్వామి ధీమా వ్యక్తం చేశారు. శనివారం పావగడ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి కృష్ణానాయక్ తరపున రోడ్డు షో నిర్వహించి మాట్లాడుతూ.. ఇల్లు లేని పేదలందరికీ ఆవాస్ యోజన ద్వారా ఇళ్లను మంజూరు చేసింది. పేద ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు బిజెపి ప్రభుత్వం కృషి చేసిందన్నారు. దేశంలోని అనేక గ్రామాలలో తాగునీటి వ్యవస్థను కల్పించిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 9 సంవత్సరాల కాలంలో పేదల సంక్షేమం కోసం కృషి చేశామన్నారు. భజరంగదళ్‌ను కాంగ్రెస్ పార్టీ నిషేధిస్తామని ఎన్నికల ప్రణాళికలో పొందుపరిచి బిజెపి గెలిచేందుకు కాంగ్రెస్ వారే పరోక్షంగా సహకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బిజెపి అభ్యర్థి కృష్ణానాయక్, తాలూకా అధ్యక్షులు రవిశంకర్‌నాయక్, డాక్టర్ జి.వెంకట్రామయ్య, అశోక్, కోటేశ్వర్‌రెడ్డి, నటరాజ్, నూర్ మహ మ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ నందు 6వ తరగతి ప్రవేశానికి ధరఖాస్తులు ఆహ్వానం



ప్రిన్సిపాల్

**అమరాపురం,మే 6,ప్రభాతవార్త:** అమరాపురం మోడల్ స్కూల్ నందు 6వ తరగతి ప్రవేశమునకు ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆధర్శ పాఠశాల ప్రిన్సిపాల్ జి.ఓబుళపతి తెలిపారు. ధరఖాస్తులను అసక్తి కల విద్యార్థులు ఈ నెల 9 నుంచి 25 తేది లోపు అన్‌లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.75, ఓసీ,బిసీ విద్యార్థులు 150 రూపాలయ వంతున ఫీజు చెల్లించాల్సి ఉంటుదన్నారు. ఈ విద్యార్థులకు అమరాపురం ఆధర్శ పాఠశాల యందు జూన్ నెల 11 తేదిన ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రవేశ ఫరీక్ష ప్రభుత్వ ఆదేశాలకు అనుగునంగా నిర్వహించ బడునని అన్‌లైన్ దరఖాస్తు చెసుకున్న అనంతరం కార్యలయంలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

## సమ్మర్ క్యాంప్ పోస్టర్ల విడుదల



పోస్టర్లు విడుదల దృశ్యం

**అమరాపురం, మే 6,ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఉన్న గ్రథాలయం నందు మే 8వ తేది నుండి జూన్ 11 వరకు సమ్మర్ క్యాంప్‌లను నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి ఇబ్రహిమ్ తెలిపారు. ఎంపీపీ ఈరన్న, ఎంపీడిఓ మునిస్వామిల సమక్షంలో సమ్మర్ క్యాంపుకు సంబందించిన పోస్టర్లను విడుదల చేశారు. వేసవి శిబిరం నందు కథలు, పుస్తక పఠణం, చిత్రలేఖనం, పుస్తక సమిక్షలు తదితర కార్యక్రమాలను ప్రతి రోజు ఉదయం 8 నుంచి 12 గంటల వరకు నిర్వహించబడునని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని లైబ్రరియన్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మారెన్న, నాగరాజు పాల్గోన్నారు.

## పతవ తరగతి ఫరీక్షలల్లో నారాయణ ప్రథమ స్థానం

- వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు మూడవ స్థానం



శ్రావణి,హార్ష నందిని,పి.కవిత,జి.ఉందన గౌరి,కె.విష్ణు ప్రియ

**గోరంట్ల,మే 6,ప్రభాతవార్త:** పదవ తరగతి ఫరీక్ష ఫలితాలలో పట్టణంలో నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన శ్రావణి 589 మార్కులతో మండలంలో ప్రథమ స్థానం కైవసం చేసు కోగా, హర్ష నందిని 687 మార్కులతో ద్వీతీయ స్థానంలో నిలచింది, శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన పి.కవిత 586 మార్కులతో మూడవ స్థానం, ఇదే పాఠశాలకు చెందిన విష్ణు ప్రియ, కుందన గౌరి ఇరువురు 585 మార్కులతో నాలుగవ స్థానం కైవసం చేసుకున్నారు. మండల వ్యాప్తంగా ఫరీక్ష ఫలితాలు, గ్రేట్ వే ఇంగ్లీష్ మీడియం పాఠశాల 100శాతం, శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల 100శాతం, శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాల 98.33 శాతం, నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల 95 శాతం, ఎస్‌కేఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల 95 శాతం, ఉదయ కిరణ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల 90.91 శాతం, న్యూ మాంటి షోరి ఇంగ్లీష్ మీడియం పాఠశాల 90 శాతం, శాంతి నికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల 78.57 శాతం, ప్రభుత్వ పాఠశాలలో మల్లాపల్లి ప్రాతమిక పాఠశాల 70 శాతం ప్రథమ స్థానంలో నిలవగా, బాలికల ఉన్నత పాఠశాల 59.72 శాతం రెండవ స్థానం, పులేరు ప్రాథమాక ఉన్నత పాఠశాల 56.60శాతం, బాలుర ఉన్నత పాఠశాల 33.33శాతం, స్థానాల్లో ఫలితాలు వచ్చాయని ఎంఈఓ గోపాల్ నాయక్ తెలిపారు.

## సిఐ అధ్వర్యంలో పోలీస్ స్టేషన్‌లో కాఫీ విత్ మెన్ కార్యక్రమం



కాఫీ విత్ మెన్ కార్యక్రమంలో పాల్గొన్న పోలీసులు

**గోరంట్ల,మే 6, ప్రభాత వార్త:** అనంత పురం రేంజ్ డిఐజి అమ్మిరెడ్డి, సత్య సాయి జిల్లా ఎస్పీ మాథవరెడ్డి అదేశాల మేరకు పోలీస్ స్టేషన్‌లో సిఐ సుబ్బ రాయుడు అధ్వార్యంలో శనివారం కాఫీ విత్ మేన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ..ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకొని పరిష్కరించాలని అసంఘికా, సమస్యాత్మక వంటి వాటికి అవకాశం ఇవ్వకుండ ముందస్తు సమాచారంతో ఎలాంటి అపశృతులు జరగకుండ నివారించాలని, మండలంలో అక్రమ మద్యం, పేకాట, గుట్కా వంటి కార్యకలాపాలకు పాల్పాడకుండ అరికట్టాలని తెలిపారు. అదేవిధంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన కానిస్టేబుళ్లు రమేష్, సురేష్, వసంత్ కుమార్ నాయక్, వెంకటేష్ లకు సిఐ సుబ్బరాయుడు రివార్డులు అందజేశారు.

## చెన్నకేశవ స్వామి దేవతా ఉద్వాసన



చెన్నకేశవ స్వామి

**ధర్మవరం,మే 6,ప్రభాతవార్త:** పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయం వారి బ్రహ్మోత్సవ వేడుకలు ఈ నెల 7వ తేది వరకు జరుగుదాయి. ఇందులో బాగవగా శనివార ం సాయంత్రం దేవత ఉద్వాసన కార్యక్రమాన్ని ఘనంగా అర్చకులు, భక్తులు నడుమ ఉభయ దాతలుగా మాగలూరు జగన్మోహన్ గుప్తా, గంగాధర్ గుప్తా, సురేష్ బాబు, కమిటీ అధ్వర్యంలో ప్రతేక పూజలు నిర్వహించారు. అనంతరం అలయ అర్చకులు కోనేరాచార్యులు, మకరంద బాబు, భాను ప్రకాష్, చక్రధర్, గుణ స్వామి మాట్లాడుతూ బ్రహ్మోత్స వాలకు ఆహ్వానించిన సకల దేవతలు, అష్టదిక్పాలకులను వారి వారి లోకాలకు పంపడానికి ముందుగా వారికి అతిధి మర్యాదలతో సాగనంపబడేదే దేవాత ఉద్వాసన అనా తెలిపారు. ఆలయ చైర్మెన్ దాశెట్టి సుబ్రమణ్యం ఆధ్వర్యంలో ఉభయ దాతలను ఘనంగా సత్కరాంచారు. అలయ చైర్మెన్ దాశెట్టి సుబ్రమణ్యం, అలయ ఈఓ వెంకటేశులు మాట్లాడుతూ ఈ బ్రహ్మత్సవ వేడుకలు మే 7వ తేది ముగుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అదయ డైరెక్టర్లు జగ్గా జయలక్ష్మి, పోరాళ్ల పద్మావతి, సత్యనారాయణ, సౌదర్యల హరి, సునీత, గాద్రాజు, మహాలక్ష్మి, అన్నమయ్య సేవా మండలి సోరాళ్ల పుల్లయ్య, వారి శష్య బృందం, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో మండల టాపర్ హేమలత



**రొద్దం,మే 6,ప్రభాతవార్త:** మండల పరిధి తుకలాపట్నం ప్రభుత్వ పాఠశాల య ందు పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో హేమలత 584 మార్కులతో మండల టాపర్‌గా నిలచింది. అత్యధిక మార్కులు రావడంతో తల్లి, తండ్రులు నాగవేణి, కే.పి.శ్రీనివాసులు అనంద ం వ్యక్తం చేస్తూ స్వీట్లు తినిపించారు. కష్టపడి చదివించినందుకు తల్లిదద్రులైన మాకు గ్రామానికి అలాగే మండలానికి మంచి పేరు తీసుకొచ్చిందన్నారు. విద్య నేర్పిన గురువులకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామన్నారు.

స్వీట్లు తినిపిస్తున్న దృశ్యం

## గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరము

**గోరంట్ల,మే 6,ప్రభాతవార్త:** గోరంట్ల శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని గ్రథాలయ అధికిరి రమేష్ నాయక్ తెలిపారు. వేసవి విజ్ఞాన శిబిరాల్లో పాల్గొని గ్రంథాలయంలో గల కథల పుస్తకాలు, మహానుభావుల జీవిత చరిత్రలు, సైన్స్, క్విజ్ పురాణాలు, ఛరిత్ర వంటి అనేక రకములైన పుస్తకాలను చదువుకొని విజ్ఞానాన్ని పెంపోందించుకోవాలని కోరారు. ఈ వేసవి సెలవుల నందు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు 6 రుండి 10వ తరగతి వరకు గల విద్యార్థిని, విద్యార్థులు అందరూ ఈ వేసవి విజ్ఞాన శిబిరాలో పాల్గొని గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొవాలని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని గ్రంథాలయానికి పంపవలసినదిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి రమేష్ నాయక్, ప్రజులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిభిరాలు

**పెనుకొండ, మే 6 ప్రభాతవార్త :** పెనుకొండ శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిభిరాలు శనివారం ప్రారంభించారు. గ్రంథాలయ అధికారి మహబూబ్ బాషా మాట్లాడుతూ.. పెనుకొండ శాఖ గ్రంథాలయంలో నిర్వహించే వేసవి విజ్ఞాన శిభిరాల్లో పాల్గొనాలన్నారు. గ్రంథాలయంలో కథల పుస్తకాలు, మహానుభావుల జీవత చరిత్రలు, సైన్స్, క్విజ్, పురాణాలు, చరిత్ర వంటి అనేక రకములైన పుస్తకాలను చదువుకుని విజ్ఞానాన్ని పెంచుకోవాలని కోరారు. ఈ వేసవి సెలవుల్లో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు 6 నుంచి 10వ తరగతి వరకు గల విద్యార్థినీ, విద్యార్థులు అందరూ ఈ వేసవి విజ్ఞాన శిభిరాల్లో పాల్గొని గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని గ్రంథాలయానికి పంపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సి.వెంకటరమణ ఉపాధ్యాయులు పి.నరసింహులు, పాఠకులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ హెల్పర్ పోస్టు భర్తీకు నోటిఫికేషన్

- ఐసీడీఎస్ ఉరవకొండ ప్రాజెక్టు సీడీపీఓ డా॥బి.ఎన్.శ్రీదేవి

**ఉరవకొండ, మే 6 ప్రభాతవార్త :** ఐసీడీఎస్ ఉరవకొండ ప్రాజెక్టు పరిధిలోని విడపనకల్లు మండలం కరకముక్కల గ్రామంలోని 1వ అంగన్‌వాడీ కేంద్రంలో ఖాళీపడ్డ అంగన్‌వాడీ హెల్పర్ పోస్టు (ఎస్సీ) భర్తీకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని ప్రాజెక్టు సీడీపీఓ డా॥బి.ఎన్.శ్రీదేవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 01-07-22 నాటికి దరఖాస్తు చేయు అభ్యర్థుల వయసు 21 సంవత్సరాల నుండి 35 సంవత్సరాలలోపు ఉండాలని, ఎస్సీ, ఎస్టీల్లో 21 సంవత్సరాలు నిండినవారు లేకపోతే 18 సంవత్సరాలు నిండినవారు కూడా అర్హులన్నారు. అంగన్‌వాడీ హెల్పర్‌కు నెలకు 7వేల రూపాయలు గౌరవ వేతనం అందించడం జరుగుతుందన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన స్థానికంగా నివాసం ఉండేవారు ఆయా సర్టిఫికేట్లతోపాటు వయసు నిర్ధారణకు పుట్టిన తేదీ, ఎస్సీ, ఎస్టీ, బీసీలైతే కులము, నివాసం సర్టిఫికేట్లు, వికలాంగులైతే ధృవపత్రం, సరికొత్త ఫోటోతో దరఖాస్తులను ఈనెల 12వ తేదీలోగా సీడీపీఓ కార్యాలయంలో అందజేయాల్సి ఉంటుందని సీడీపీఓ వివరించారు.

## సత్తా చాటిన శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాల

-మండల టాపర్‌గా నిలిచిన వాల్మీకి అనుష్క



వాల్మీకి అనూష, ధర్మవరం అంజలి, రాజాల శ్రావణి

**ఉరవకొండ, మే 6 ప్రభాతవార్త :** పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో పట్టణంలోని శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాల సత్తా చాటింది. పాఠశాలకు చెందిన వాల్మీకి అనూష 585 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. పాఠశాలకు చెందిన ధర్మవరం అంజలి 583 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలువగా, కణేకల్లు మహమ్మద్ సుభాన్ 579 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచాడు. కేత తన్మయి సాయిశ్రీ 575 మార్కులు సాధించగా, అంపే తరుణశ్రీ, మారపరెడ్డి గారి కీర్తిశ్రీ, ఉత్తపల్లి సహస్ర 572 మార్కులు చొప్పున సాధించగా, రాజాల శ్రావణి 570 మార్కులు సాధించింది. మామిళ్ల రామ్‌చరణ్ 568 మార్కులు, రాచమడుగు సాయినాథ్, బోయ మనోజ్‌కుమార్ 567 మార్కుల చొప్పున సాధించగా, చిన్నపోలు సాహితి, అలకపెంట గాయత్రి 563 మార్కుల చొప్ప ్న, యల్లపునేని గురుఅఖిల్, ఖాజీ మహమ్మద్ రవుఫ్ 560 మార్కుల చొప్పున, చింతా కీర్తన యాదవ్ 557 మార్కులు, బెలగల్ అంజుమ్‌నాజ్ 553 మార్కులు సాధించింది. కాగా ధర్మవరం అంజలి సోదరుడు సాయి రాహుల్ పరీక్షల సమయంలో గత నెల 8వ తేదీన బావిలో ఈతకు వెళ్లి మృతి చెందాడు. సోదరుడు మరణించిన దుఃఖంలోనూ అంజలి పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించడం విశేషంగా చెప్పాలి.

## గర్భవతులకు మెరుగైన వైద్య సేవలు అందించండి

- రాకెట్ల, పి.కౌకుంట్ల పీహెచ్‌సీలను తనిఖీ చేసిన డీఎంహెచ్‌ఓ వీరబ్బాయి

**ఉరవకొండ, మే 6 ప్రభాతవార్త :** గర్భవతులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వీరబ్బాయి సూచించారు. శనివారం ఆయన మండల పరిధిలోని రాకెట్ల, పి.కౌకుంట్ల పీహెచ్‌సీలను తనిఖీ చేసి రికార్డులు, కాన్పుల గది, ల్యాబ్, మందుల గది, వార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఎన్‌సీడీసీడీ స్క్రీనింగ్ పకడ్బందీగా చేయాలని, వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమాలకు ప్రజలను అధిక సంఖ్యలో తరలించాలన్నారు. పీహెచ్‌సీల్లో కాన్పుల సంఖ్యను పెంచి లింగ వివక్షతపై మహిళలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుజాత, రాకెట్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్‌నాయక్, సీహెచ్‌ఓ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.యండి.షఫీ, పి.కౌకుంట్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ అనికేత్, డాక్టర్ లక్ష్మి చందన సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవి ఉచిత విజ్ఞాన శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

- ఎంఈఓ హెచ్.ఈశ్వరప్ప, శాఖా గ్రంధాలయ అధికారి వై.ప్రతాప్‌రెడ్డి

**ఉరవకొండ, మే 6 ప్రభాతవార్త :** ఉరవకొండ శాఖా గ్రంధాలయంలో ఈనెల 8వ తేదీ నుండి జూన్ 11వ తేదీ వరకు 35 రోజులపాటు కొనసాగే వేసవి ఉచిత విజ్ఞాన శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండలవిద్యాధికారి హెచ్.ఈశ్వరప్ప, శాఖా గ్రంధాలయ అధికారి వై.ప్రతాప్ రెడ్డి కోరారు. ఉరవకొండ శాఖా గ్రంధాలయం ఆధ్వర్యంలో పట్టణంలోని మండల వనరుల కేంద్రంలో జరిగిన కార్య క్రమంలో వారు ఉపాధ్యాయులతో కలిసి వేసవి విజ్ఞాన శిబిరాల బ్రోచర్లు, కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా గ్రంధాలయ అధికారి వై.ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ శిబిరంలో పిల్లలకు పత్రికలపట్ల ఆసక్తి కలిగించడం, గ్రంధాలయాల గూర్చి తెలియజేయడం, కథలు చెప్పడం, వినిపించడం జరుగుతుందని వివరించారు.

## పదోవతరగతి ఉత్తీర్ణత శాతం ఇలా



కుషి

**అమరాపురం,మే 6,ప్రభాతవార్త:** మండలం లో ప్రభుత్వ మరియు ప్రవేట్ పాఠశాలలో పదవ తరగతి పరిక్ష పలితాల యందు సాయి విద్యానికేతన్ పాఠశాల కుషి 585 మార్కులతో ప్రథమ స్థానం, ప్రభుత్వ భాలికల గురుకుళ పాఠశాల భాలిక అక్ష్యయ 558 మార్కులతో ద్వీతియ స్థానం పొందారు. వలస ఉన్నత పాఠశాల యందు 23 మందికి గాను 9 మంది, గౌడనకుంట 56 మందికి గాను 27 మంది, అమరాపురం నందు 111 మందికి గాను 24 మంది, హాలుకురు 11 మందికి గాను ముగ్గురు, పి.హేమావతి 67 మందికి గాను 14 మంది, బసవనపల్లి 43 మందికి గాను 14 మంది, కె.శివరం 39 మందికి గాను 6 మంది ఆదర్శ పాఠశాల 94 మందికి గాను 49 మంది, కే.జి.బి.వి పాఠశాల యందు 39 మందికి గాను 6 మంది, ఎపిఆర్‌ఎస్‌డబ్ల్యూ 76 మందికి గాను 51 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ సత్యనారాయణ తెలిపారు. సాయి విద్యానికేతన్ పాఠశాల యందు 23 మందికి గాను 15 మంది, వాసవి పాఠశాల యందు 36 మందికి గాను 27 మంది పాసైనారు.

